# 14వ అధ్యాయము

# విశ్వాసానికి మూలాధారమైన సూత్రాలు

> విశ్వాసము లేకుండ దేవునికి ఇష్టుడైయుండుట అసాధ్యము; దేవునియొద్దకు వచ్చువాడు ఆయన యున్నాడనియు, తన్ను వెదకువారికి ఫలముదయచేయు వాడనియు నమ్మవలెను గదా (హెబ్రీ 11:6)

విశ్వాసులమైన మనం మనయొక్క విశ్వాసాన్ని దేవుని యొక్క ఉనికిని ఆధారంచేసుకొని మరియు ఆయన తన్ను వెదకని వారికంటేకూడ తన్ను వెదికే వారియెడల భిన్నంగా వ్యవహరిస్తాడు అని నమ్మి ఆ రీతిగా మన విశ్వాసాన్ని నిర్మించుకుంటాం. మనం ఎప్పుడైతే ఈ రెండు విషయాలను ***నిజంగా*** విశ్వసిస్తామో అప్పుడు దేవుణ్ని సంతోషపెట్టటం ప్రారంభిస్తాము, ఎందుకంటే ఈ రెండు విషయాలను నమ్మి వెంటనే దేవుణ్ని వెతకటం ప్రారంభిస్తాం కనుక. దేవుణ్ని వెతకటం అనగా 1. ఆయన చిత్తాన్ని తెలుసుకోవటం 2. ఆయనకు విధేయత చూపటం 3. ఆయన వాగ్దానాల యందు విశ్వాసం చూపటం అన్నమాట. ఇవి అన్నియు మన అనుదిన జీవితంలో ఉండవలసిన అంశాలు.

ఈ అధ్యాయం మనం విశ్వాసంలో నడవటం అనే అంశం మీద కేంద్రీకృతమైవుంది. అనేక మంది బైబిలుకు సంబంధం లేని వాటికి, మరిముఖ్యంగా ఐహిక పరమైన అభివృద్ధికి విశ్వాసం అవసరం అని వక్కాణించి చెబుతుండటం దురదృష్టకరం. ఆ కారణంచేత కొంతమంది ఈ అంశం గురించి మాట్లాడుటకే భయపడతారు. ఎవరో నదిలో పడి మునిగిపోయారన్న కారణంచేత మనం నీళ్ళు తాగటం మానివేస్తామా! మనం లేఖనాపరిజ్ఞానంలో సమతుల్యంగా వ్యవహరించగలం. ఈ అంశం మీద బోధించుటకు బైబిలులో అనేక విషయాలు ఉన్నాయి, మరియు దేవుడు తన వాగ్దానాలయందు మనం విశ్వసించుటకు కృషి చేయాలని కోరుతున్నాడు.

యేసు, దేవునియందు విశ్వాసం వుంచిన ఒక వ్యక్తి గురించి ఉదాహరణగా చెబుతున్నాడు, అంతేకాక ఆయన తన శిష్యులు విశ్వాసంలో అతనిని మాదిరిగా తీసుకోవాలని కూడా ఆశిస్తున్నాడు. అదేవిధంగా శిష్యులను చేయు బోధకుడు, దేవుని యందు తను ప్రగాఢమైన విశ్వాసం చూపుటలో ఒక మాదిరిగా వుంటూ తన శిష్యులకు ఆ ప్రకారంగా దేవుని వాగ్దానముల యందు విశ్వాసం చూపులాగున బోధించాలి. ఇది చాలా ముఖ్యమైన విషయం. విశ్వాసం లేకుండా దేవునికి ఇష్టులైవుండుట ఎంత అసాధ్యమో, విశ్వాసం లేకుండా మన ప్రార్థనలకు జవాబు పొందుట కూడా అంతే అసాధ్యం (మత్తయి 21:22; యాకోబు 1:5-8). సందేహించు వారు తమ ఆశీర్వాదములను పోగొట్టుకొంటారు అని విశ్వసించువారు వాటిని పొందుతారు అని లేఖనములు స్పష్టముగా చెబుతున్నాయి. యేసు అంటున్నాడు, “నమ్ము వానికి సమస్తమును సాధ్యమే” (మార్కు 9:23).

## విశ్వాసానికి నిర్వచనము

విశ్వాసానికి బైబిలు ప్రకారమైన నిర్వచనము మనము హెబ్రీ 11:1 లో చూడగలము.

విశ్వాసమనునది నిరీక్షింపబడువాటియొక్క నిజ స్వరూపమును,

అదృశ్యమైనవి యున్నవనుటకు రుజువునై యున్నది

ఈ నిర్వచనం ద్వార మనము విశ్వాసానికి సంబంధించిన అనేక లక్షణములను తెలుసుకోగలం. అందులో మొదటి లక్షణం, విశ్వాసం కలిగిన వ్యక్తి **నమ్మకాన్ని**, లేదా ధైర్యాన్ని కలిగియుంటాడు. ఇది ఆశించటం వంటిది కాదు, ఎందుకంటే విశ్వాసము అనునది "***నిరీక్షింపబడు వాటియొక్క*** నిజ స్వరూపము. ఆశించటం అనునది సందేహానికి తావు నిస్తుంది. ఆశించటం ఎల్లప్పుడు, "ఉండవచ్చు" అని చెబుతూవుంటుంది. ఉదాహరణకు, నేను ఇలా చెప్పవచ్చు, "నేను ఈరోజు వర్షం పడుతుందని ఆశిస్తున్నాను, అందువల్ల నా తోటకు పుష్కలమైన నీరు లభిస్తుంది. నేను వర్షం పడాలని కోరుకుంటున్నాను, కాని అది పడుతుందో లేదో చెప్పలేను. నాకా నమ్మకంలేదు. విశ్వాసం అనునది ఎప్పటికి నిశ్చితమైనది, "నిరీక్షింపబడువాటి యొక్క నిజ స్వరూపము"

ప్రజలు పిలిచే ***విశ్వాస ం*** లేక ***నమ్మకం*** అనునది బైబిలు ఆధారమైన విశ్వాసం కాదు. ఉదాహరణకు, వారు ఆకాశములోని నల్లమబ్బులను చూసి, "వర్షం పడవచ్చు అనుకుంటున్నాను" అని చెబుతారు. వారు వర్షం ఖచ్చితంగా పడుతుందని చెప్పలేరు, కాని వర్షం పడే అవకాశమున్నదని భావిస్తారు. బైబిలు ఆధారమైన విశ్వాసంలో అపనమ్మకం వుండదు. దేవుడు వాగ్దానం చేసిన వాటిని తప్ప మరి దేనిని అది విశ్వసించదు.

### విశ్వాసమనునది అదృశ్యమైనవి యున్నవనుటకు రుజువునైయున్నది

విశ్వాసము యొక్క నిర్వచనము హెబ్రీ 11:1లో ఈ విధంగా వ్రాయబడియున్నది, "విశ్వాసమనునది అదృశ్యమైనవి యున్నవనుటకు రుజువునై యున్నది". ఏదైన మనము మన శారీరక స్పర్శలతో గుర్తించగలిగితే విశ్వాసము ఇక అవసరములేదు.

ఒకవేళ ఇప్పుడే ఎవరైనా నీతో "నీ చేతిలో పుస్తకమున్నది కాని అదివున్నదని నేను ఎందుకో ఎలాగో వివరించలేకపోతున్నాను" అని నీతో చెప్పినయెడల నీవు తప్పకుండ అతనితో ఏదో తప్పు లేక లోపమున్నదని అనుకుంటావు. నీవు ఇలా అనుకుంటావు "చేతిలో పుస్తకము వున్నదని **నమ్మవలసిన** అవసరమెందుకు నీవు దానిని చూడగలిగినప్పుడు."

***విశ్వాసము కనిపించనిది ఉన్నదని నమ్ముట.*** ఉదాహరణకు ఈ అక్షరాలు వ్రాసే సమయములో నా తోనే ఒక దూతవున్నదని నమ్ముచున్నాను. నేను దానిని నమ్ముచున్నాను. అది వున్నదని రూఢిగా ఎలా చెప్పగలను? నేను దేవదూతను చూశానా? లేదు. నేను దేవదూతను తాకగలిగానా లేక ఆ దూత ఎగురుట వినగలిగానా? లేదు. నేను విని, చూసి, తాకినట్లయితే దేవదూత ఉన్నదని నమ్మనవసరము లేదు, ఎందుకనగా నాకు ***తెలుసు*** కాబట్టి.

మరి దేవదూత నాతో ఉన్నదని ఎలానమ్మగలను? ఏ ఆధారముచేత? నా నమ్మకము

దేవుని వాగ్దానమును బట్టి ఏర్పడినది. కీర్తన 34:7లో దేవుడు ఈ విధంగా వాగ్దానము చేసాడు, "యెహోవా యందు భయభక్తులు గలవారి చుట్టు ఆయన దూత కావలియుండి వారిని రక్షించును." నేను నమ్మేదానికి వాక్యాధారము తప్ప మరేమీ లేదు. ఇది నిజమైన వాక్యానుసారమైన విశ్వాసము "అదృశ్యమైనవి అనగా కనిపించనవి ఉన్నవని నమ్ముట." లోకంలో ఎంతో మంది "చూసినమ్ముట" అంటారు కాని వాక్యము దానికి విరుద్ధంగా బోధిస్తుంది: "చూడకుండ నమ్ముట."

దేవుని యందు మనకు విశ్వాసము ఉన్నయెడల ఆయన వాగ్దానము నమ్మినయెడల కొన్ని సందర్భాల్లో మనము ఆయన వాగ్దానాన్ని అనుమానిస్తుంటాము. ఎందుకనగా మన పరిస్థితుల్లో మార్పు ఉండదు కనుక. ఈ విషయములో మనం కేవలం అనుమానమును జయించి, విశ్వాసములో నిలకడగా ఉంటూ ఎదిరించి దేవుడు తప్పక మన జీవితాల్లో తన వాగ్దానాలను నెరవేరుస్తాడు అని హృదయపూర్వకంగా నమ్మాలి. ఎందుకనగా దేవుడు అసత్యమాడని వాడు (తీతుకు 1:2).

## విశ్వాసము ఎలా పొందగలము?

విశ్వాసము కేవలము దేవుని వాగ్దానాల మీద మరియు వాక్యము మీద ఆధారపడియున్నది, "***కాగా వినుట వలన విశ్వాసము కలుగును,*** వినుట క్రీస్తును గూర్చిన మాట వలన కలుగును" (రోమా 10:17). దేవుని వాక్యము మన చిత్తమును బయలుపరచుచున్నది. దేవుని చిత్తము తెలిసికొన్నప్పుడే మనము దేవుణ్ని నమ్మగలము.

అందువలన మనకు విశ్వాసము కలగాలంటే దేవుని వాగ్దానములు చదవాలి (వినాలి). విశ్వాసము కొరకు ప్రార్థన చేయుటవలన గాని, దాని కొరకు ఉపవాసము ఉండుట వలన కాని లేక మరొకరు మన శిరస్సు మీద చేతులుంచి అభిషేకించుట వలనగాని పొందలేము. అది కేవలం దేవుని వాక్యం వినుట వలన మాత్రమే కలుగును మరియు వినిన తరువాత దానిని నమ్మే నిర్ణయం తీసుకోవాలి.

మనము పొందిన విశ్వాసము బలపరచుకోగలము. పరిశుద్ధ గ్రంథములో విశ్వాసము వివిధ స్థాయిలో కనబడుతుంది. అల్పవిశ్వాసము నుండి కొండను కదిలించే విశ్వాసము. వ్యాయామము మరియు ఆహారము తీసుకున్నప్పుడు మానవ శరీరం కండలు పెరిగినట్లుగా మన విశ్వాసము కూడ అభివృద్ధి చెందగలదు. మనకున్న విశ్వాసమును దేవుని వాక్యమును ధ్యానించుట ద్వార పోషించాలి. మనమ సమస్యలు ఎదుర్కొన్నప్పుడు, అందోళన చెందినప్పుడు మనకున్న విశ్వాసము కనపరచాలి. దేవుడు తన బిడ్డలు ఎన్నడును చింతించకుండ ఆయన యందు అన్ని విషయాల్లో నమ్మిక ఉంచవలసిందిగా దేవుడు ఆశిస్తున్నాడు (మత్తయి 6:25-34; ఫిలిప్పీ 4:6-8; 1పేతురు 5:7). చింతించకుండ ఉండుట ద్వార మన విశ్వాసమును కనబరుస్తాము.

దేవుడు పలికిన మాట మనము నిజముగా నమ్మిన యెడల అది సత్యమని మన మాటల్లో చేష్టల్లో చూపిస్తాము. మనము యేసుక్రీస్తు నిజముగా దేవుని కుమారుడని

విశ్వసించినట్లయితే, దేవుడు మన ప్రతి అవసరమును తీర్చును అని నమ్మిన యెడల ఆ విధముగానే మాట్లాడతాము, ప్రవర్తిస్తాము. పరిశుద్ధ లేఖనములో అనేకమైన ఉదాహరణలు వున్నవి. విశ్వాసులు వారి అవసరత సమయంలో దేవుణ్ని విశ్వసించినచో అనేక అద్భుతాలు పొందుతారు. ఉదాహరణకు ఈ వచనములు చదువుము (రాజులు 4:1-7; మార్కు 25:25-34; లూకా 19:1-10; అపొ 14:7-10).

## విశ్వాసం హృదయమునకు సంబంధించింది

వాక్యానుసారమైన విశ్వాసము మనసులో నుండి కాక హృదయములో నుండి పనిచేయును. అపొస్తలుడైన పౌలు వ్రాస్తున్నాడు "హృదయములో విశ్వసించును" (రోమా 10:10). యేసు ఈ విధంగా పలికారు : "ఎవడైనను ఈ కొంకెను చూచి నీవు ఎత్తబడి సముద్రములో పడవేయుబడుదువు అని చెప్పి తన మనస్సులో సందేహింపక తాను చెప్పినది జరుగునని నమ్మినయెడల వాడు చెప్పినది జరుగునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను" (మార్కు 11:2).

మనస్సులో అనుమానములుండుట సాధ్యమే అయినప్పటికి హృదయములో విశ్వాసము ఉండుటవలన మనము దేవుడు వాగ్దానము చేసిన దానిని పొందుచున్నాము. వాస్తవానికి అనేక మార్లు మనము ఎప్పుడైతే దేవుని వాగ్దానాలను నమ్ముటకు విశ్వసించుటకు ప్రయత్నిస్తామో అప్పుడు మన మనస్సు సాతాను ద్వారా మరియు మన శరీర ప్రభావము వలన అనేకమైన సందేహాలకు లోనవుతుంది. ఇలాంటి సమయములోనే సందేహాలను దేవుని వాగ్దానాలతో భర్తీ చేసి విశ్వాసములో బలముగా ఉండాలి.

## విశ్వాసములో సాధారణమైన తప్పిదములు

కొన్నిసార్లు మనం దేవుని ముందు విశ్వాసము చూపించినప్పుడు మనం ఆశించినది పొందక పోవచ్చును. ఎందుకంటే మనం వాక్యానుసారంగా విశ్వసించుటలేదు. దేవుడు వాగ్దానము చేయనిదాని కొరకు ఆశపడి ఎదురుచూస్తు విశ్వాసము కనపరుచుట వలన సాధారణమైన తప్పిదములు జరిగే అవకాశముంది.

ఉదాహరణకు బిడ్డల కొరకు వివాహమైన దంపతులు దేవుని మీద ఆధారపడివుండాలని లేఖనములు చెబుతున్నాయి ఎందుకంటే వారి విశ్వాసానికి ఆధారమైన వాగ్దానం దేవుని వాక్యములో ఉన్నది కనుక.

నాకు తెలిసిన ఒక భార్యభర్తల గురించి చెబుతాను. వారికి పిల్లలు కలుగరు అని డాక్టరుగారు పరీక్షించి ఖచ్చితంగా తేల్చి చెప్పారు. కాని వారివురు దేవుని యందు ప్రగాఢ విశ్వాసముంచారు. ఈ క్రింది ప్రమాణాల మీద నమ్మికయుంచటం ప్రారంభించగా దేవుడు వారికి సంతానం కలుగ జేసారు:

> నీ దేవుడైన యెహోవానే సేవింపవలెను అప్పుడు ఆయన నీ ఆహారమును నీ పానమును దీవించును. నేను నీ మధ్య నుండి రోగము తొలగించెదను. కడుపు దిగబడునదియు గొడ్డుదియు నీ దేశములోను

ఉండదు. నీ దినముల లెక్క సంపూర్తి చేసెదను (నిర్గమ 23:25-26)

సమస్త జనములకంటె ఎక్కువగా నీవు ఆశీర్వదింప బడుదువు. నీలో మగవానికే గాని ఆడదానికే గాని గొడ్డుతనముండదు. నీ పశువులలోనైన ఉండదు (ద్వితీ 7:14)

ఈ ప్రమాణములు పిల్లలు లేని దంపతులకు ధైర్యమునిస్తుంది, ప్రోత్సహిస్తుంది ! మగ శిశువు కావాలని లేక ఆడబిడ్డ కావాలని మనం కోరుకుంటాం కాని వాక్యములో స్పష్టముగా వ్రాయబడలేదు. మన విశ్వాసం సార్థకత చెందాలంటే మనం లేఖనముల పరిధులను మించి ఆశించకూడదు. కాబట్టి దేవుడు ఎవరినిస్తే వారి కొరకు ఎదురు చూడాలి. దేవుని ప్రమాణాల మీద మనం నమ్మకముంచాలి.

వాక్యానుసారమైన వాగ్దానమును పరిశీలించి అప్పుడు ఆ వాగ్దానమును ఆధారము చేసుకొని ఏ విధంగా విశ్వసించాలి అన్నది నిర్ణయించుకుందాం.

ఆర్భాటముతోను ప్రధాన దూత శబ్దముతోను దేవుని బూరతోను పరలోకము నుండి ప్రభువు దిగివచ్చును. క్రీస్తునందుండి మృతులైన వారు మొదట లేతురు (1 థెస్స 4:16).

ఈ వాక్యమును ఆధారము చేసుకొని యేసుప్రభువు మరల తప్పక తిరిగి వస్తారని నమ్మగలము. మనము యేసుప్రభువు రేపు వస్తాడని నమ్మి ఆవిధంగా ప్రార్థించవచ్చునా? లేదు ఎందుకంటే లేఖనములలో ఆవిధంగా ఎక్కడా వాగ్దానము చేయబడలేదు. వాస్తవంగా ఆయన రాకడ దినం కాని లేక ఘడియకాని ఎవ్వరికీ తెలియదు అని యేసు చెప్పాడు.

యేసుక్రీస్తు రేపు వస్తాడని ***నమ్మకంతో*** నిరీక్షణతో ప్రార్థన చేయవచ్చు కాని తప్ప కుండా ఖశ్చితంగా రేపు వస్తాడు అని మాత్రం చెప్పలేము. మనము విశ్వాసముతో ప్రార్థన చేసిన యెడల మన ప్రార్థన దేవుడు ఆలకిస్తాడు అనే నమ్మకం కలిగి వుండాలి, ఎందుకంటే దేవుడు ఈ విధంగా వాగ్దానం చేసాడు.

ఈ వాక్యాన్ని ఆధారము చేసుకొని మరణించిన విశ్వాసులు యేసు రాకడ సమయములో తప్పక పునరుత్థానము చెందుతారని మనము నమ్మవచ్చును. యేసు ప్రభువు రెండవసారి వచ్చినప్పుడు మనలో జీవించి వున్న వారు, "క్రీస్తు నందు మరణించిన వారు" మహిమగల శరీరముతో పునరుత్థానము చెందినట్లుగా వీరు కూడా ఆవిధంగా ఒకేసారి వారితోపాటు పునరుత్థానం చెందుతారని విశ్వసించగలమా? లేదు పరిశుద్ధలేఖనము ఆవిధముగా ప్రస్తావించుటలేదు. "క్రీస్తునందు మృతులు మొదట లేతురు" అని వ్రాయబడియున్నది. తరువాత వెంటనే వచనము ఈ విధంగా వ్రాయబడింది, "ఆ మీదట సజీవులమై నిలిచియుండు మనము వారితో కూడ ఏకముగా ప్రభువును ఎదుర్కొనుటకు ఆకాశమండలమునకు మేఘముల మీద కొనిపోబడుదుము" (1 థెస్స 4:17). యేసు రాకడ దినమున "క్రీస్తు నందు మరణించిన వారు" మొదట మహిమ శరీరం పొందే అవకాశం లేదు. దేవుని వాక్యం అదే విధంగా చెబుతోంది.

మనము ఒకటి ఆశించిన యెడల అది దేవుని చిత్తప్రకారము మనము

పొందగలమని నమ్మాలి, విశ్వసించాలి. దేవుని చిత్తము మన యెడల వాక్యము ద్వార మాత్రమే కనుగొనగలము.

నేను రేపు మీ యింటికి వస్తానని నీకు ముందు వాగ్దానం చేయాలి, అలా నేను వాగ్దానము చేయకపోయినా నేను వస్తానని నీవు అనుకుంటునట్లయితే అది అవివేకమవుతుంది. వాగ్దానము లేని విశ్వాసం నిరర్థకము. వాగ్దానం మీదనే మన విశ్వాసం కట్టాలి లేకపోతే అది బుద్ధిహీనతవుతుంది. కనుక దేవుణ్ని అడగక మునుపు నీకు నీవు ఈ విధంగా ప్రశ్నించుకో - నేను కోరుకొనేది వాక్యప్రకారంగా వాగ్దానము చేయబడిందా? నీకు వాగ్దానం లేక పోయినట్టయితే నీ విశ్వాసమునకు పునాది లేదు.

## రెండవ సాధారణమైన తప్పిదము

క్రైస్తవులనేక మంది దేవుడు పెట్టిన షరతులను మొదట పాటించకుండ, వారి జీవితంలో దేవుని వాగ్దానం నెరవేరాలని ఆశిస్తుంటారు. ఉదాహరణకు నేను కీర్తన 37 లో వ్రాయబడిన ఈ వాక్యమును అనేక మంది ఎత్తి చూపించుట గమనించాను: "దేవుడు నీ హృదయ వాంఛలను నెరవేర్చును అని వాక్యము చెప్పుచున్నది. దాని కొరకే నేను నమ్ముచున్నాను."

అయినప్పటికిని ఈ వాక్యము దేవుడు మన హృదయ కోరికలన్నీ నెరవేరుస్తాడని మాత్రమే బోధించుట లేదు. ఈ విధంగా కూడా బోధిస్తున్నది:

> "చెడ్డవారిని చూచి నీవు వ్యసనపడకుము. దుష్కార్యములు చేయువారిని చూచి మత్సర పడకుము. వారు గడ్డివలెనే త్వరగా ఎండిపోవుదురు. పచ్చని కూర వలనే వాడిపోవుదురు. యెహోవా యందు నమ్మికయుంచి మేలుచేయుము. దేశమందు నివసించి సత్యము అనుసరించుము, యెహోవాను బట్టి సంతోషించుము. ఆయన నీ హృదయవాంఛలను తీర్చును. మార్గమును యెహోవాకు అప్పగింపుము. నీవు ఆయనను నమ్ముకొనుము ఆయన నీ కార్యము నెరవేర్చును" (కీర్తన 37:1-5)

దేవుడు మన హృదయ వాంఛలను తీర్చాలంటే మనము ఆ షరతులన్నీ నెరవేర్చాలి. ఈ వాక్యభాగములో నేను ఎనిమిది షరతులను కనుగొన్నాను. మనం ఆ షరతులను పాటించని యెడల దేవుని దీవెన పొందుటకు అర్హులము కాలేము. మన విశ్వాసమునకు పునాది ఉండదు.

క్రైస్తవులు ఫిలిప్పీయులకు వ్రాసిన పత్రికలో వాగ్దానాన్ని వాడుతూ వుంటారు : "కాగా దేవుడు తన ఐశ్వర్యము చొప్పున క్రీస్తు యేసు నందు మహిమలో మీ ప్రతి అవసరమును తీర్చును" (ఫిలిప్పీ 4:19). ఆయినప్పటికీ ఈ వాగ్దానమునకు శరతులు వున్నవా? అవును ఉన్నవి.

ఫిలిప్పీ 4:19లో ఇవ్వబడిన వాగ్దానము యొక్క సందర్భం నీవు పరిశీలించినచో ఇది క్రైస్తవులందరికీ వర్తించదు అని గ్రహిస్తావు. ఫిలిప్పీయులందరికి వారి అవసరము తీర్చునని

పౌలుకు తెలుసు, ఎందుకనగా వారు నమ్మకముగా దేవునికి కానుకలు పంపించారు. వారు యేసు ఆజ్ఞాపించిన రీతిగా దేవుని రాజ్యమును ఆయన నీతిని మొదట వెతికారు, కనుక దేవుడు క్రీస్తు (మత్తయి 6:33)లో వాగ్దానము చేసినట్లుగా వారి ప్రతి అవసరమును తీర్చెను. మనకు దేవుడు అనుగ్రహిస్తాను అని చేసిన వాగ్దానాలన్నీ కూడా షరతులతో కూడినవి మనము ఆ షరతులన్ని పాటిస్తే మరియు దేవుని కిచ్చు వారిగా ఉంటేనే దేవుడు ఆ వాగ్దానాలను మన జీవితంలో నెరవేరుస్తాడు.

దేవుడు మనకిచ్చిన ధనం విషయంలో మనకాజ్ఞాపించిన ఆజ్ఞలకు విధేయతగా వుండని యెడల దేవుడు మన అవసరాలు తీరుస్తాడని అనుకోవటానికి అర్హులము కాము. పాత నిబంధన కాలంలో ప్రజలు శపించబడ్డారు అని చెప్పాడు దేవుడు ఎందుకనగా వారు దేవునికి చెందవలసిన దశమ భాగములు నమ్మకముగా ఇవ్వలేదు. కాని దేవుడు వారికి ప్రమాణం చేసాడు నమ్మకముగా కానుకలు ఇచ్చిన వారిని అధికముగా దీవిస్తానని (మలాకి 3:8-12).

బైబిలులో మనకు వాగ్దానం చేయబడిన అనేక దీవెనలు దేవుని యందు మనకున్న విధేయత మీద ఆధారపడివున్నాయి. కనుక మనం ఒకానొక అవసరత కొరకు దేవుణ్ని విశ్వసించకముందే ఈ విధంగా ప్రశ్నించుకోవాలి: "ఆ వాగ్దానములో వున్న షరతులన్నిటినీ నేను పాటిస్తున్నానా లేదా?"

## మూడవ సాధారణమైన తప్పిదము

నూతన నిబంధనలో యేసు షరతులతో కూడిన వాగ్దానమిచ్చి యున్నాడు, దానిని మనం ప్రార్థించునప్పుడెల్లా జ్ఞాపకముంచుకోవాలి:

అందుకు యేసు వారితో ఇట్లనెను, "మీరు దేవుని యందు విశ్వాసముంచుడి. ఎవడైనను ఈ కొండను చూచి - "నీవు ఎత్తబడి సముద్రములో పడవేయబడుమని" చెప్పి, తన మనస్సులో సందేహింపక తాను చెప్పినది జరుగునని నమ్మినయెడల వాడు చెప్పినది జరుగునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. ***అందుచేత ప్రార్థన చేయునప్పుడు మీరు అడుగుచున్న వాటినెల్లను పొందియున్నామని నమ్ముడి; అప్పుడు అవి మీకు కలుగునని*** మీతో చెప్పుచున్నాను" (మార్కు 11:22-24).

యేసు చెప్పిన షరతులు ఏమనగా మనము ఒక దాని కొరకు ప్రార్థన చేసినప్పుడు అది పొందియున్నామని నమ్మవలెను. క్రైస్తవులందరు ఒక పొరపాటు చేస్తువుంటారు, అదేమనగా మన ప్రార్థనకు సమాధానం వచ్చిన తరువాతనే మనకు దేవుడిచ్చాడని విశ్వసించి నమ్ముతారు. వారు ***తాము పొందబోతాము*** అనే అనుకుంటుంటారు కాని తాము ***పొందియున్నామని*** నమ్మరు.

దేవుడు వాగ్దానము చేసిన దానిని మనం అడిగినప్పుడు, ***మనం ప్రార్థించగా*** అది పొందియున్నామని నమ్మి దేవునికి ప్రార్థన ద్వారా కృతజ్ఞతలు తెలియపరచాలి. మనము అడిగినది చూడక ***మునుపే*** చూసామని నమ్మాలి అంతేకాని చూసిన ***తరువాత*** నమ్మటం కాదు. పౌలు వ్రాసినట్లుగా మన అక్కరలను దేవునికి కృతజ్ఞతా పూర్వకంగా విన్నవించవలెను:

> దేనిని గూర్చియు చింత పడకుడి గాని ప్రతి విషయములోను ప్రార్థన విజ్ఞాపనముల చేత కృతజ్ఞతా పూర్వకంగా మీ విన్నపములు దేవునికి తెలియజేయుడి (ఫిలిప్పీ 4:6).

నేను ఇంతకు మునుపు చెప్పిన విధంగా నిజంగా మనం హృదయ పూర్వకంగా దేవుణ్ని విశ్వసించినట్లయితే మనం విశ్వసించినదాని ప్రకారంగా మన మాటలు, చేష్టలు ఉంటాయి. అందుకే యేసు ఈ విధంగా అన్నాడు:

> సర్ప సంతానమా మీరు చెడ్డవారై యుండి ఏలాగు మంచి మాటలు పలుకుదురు? హృదయమందు నిండియుండు దాని బట్టి నోరు మాటలాడును గదా! (మత్తయి 12:34).

కొంతమంది విశ్వాసులు ఒకదాని కొరకు పదేపదే అడుగుచువుంటారు. వారు పూర్తిగా అది పొందియున్నామన్న సంగతి వారు నమ్మటం లేదని బోధపడుతోంది. మనము ప్రార్థించినప్పుడు పొందియున్నామని నమ్మిన యెడల మరల దానికొరకు అడగనవసరము లేదు. తరచు ఒకే విషయం గురించి అడిగినప్పుడు మనం దేవుణ్ని అనుమానిస్తున్నట్లు ఉంటుంది, ఎందుకనగా మొదటి సారి ప్రార్థించినప్పుడు మన ప్రార్థన దేవుడు వినలేదనే అనుమానం కలుగుతుంది.

## యేసు ఒక విషయం గురించి పదేపదే ప్రార్థించాడా?

ఒకే విషయము కొరకు గెత్సెమనే తోటలో యేసు మూడు మారులు విన్నపము చేసినట్లుగా మనము మత్తయి 26:39-44 లో చూస్తాం. ఇక్కడ మనం ఒక విషయాన్ని గమనించాలి. యేసు దేవుడు బయలుపరచిన దానికి అనుగుణంగా విశ్వాసంతో ప్రార్థించటం లేదు. యేసు వాస్తవానికి మూడు మార్లు వీలయితే సిలువ మరణాన్ని తప్పించమని ప్రార్థించాడు. దేవుని చిత్తానికి వ్యతిరేకంగా తాను ప్రార్థిస్తున్నానని యేసుకు తెలుసు. అందుచేత ఆ ప్రార్థనలోనే అతడు మూడుసార్లు దేవుని చిత్తానికి లోబడినట్లుగా మనం గమనిస్తాం.

ఇదే ప్రార్థన అనేకమంది క్రైస్తవులు తప్పుగా అర్థం చేసుకొని వారి ప్రార్థనలో దీనిని ఒక ఉదాహరణగా వాడుతుంటారు. మరి కొందరు బోధిస్తుంటారు మనం యేసును మాదిరిగా తీసుకొని మన ప్రార్థన చివరిలో "దేవా నీ చిత్తమైతే" లేదా "నా చిత్తము కాదుగాని నీ చిత్తప్రకారమే జరిపించుము' అన్న మాటలు చేర్చాలని చెబుతుంటారు.

ఇక్కడ ఒక విషయం జ్ఞాపకముంచుకోవాలి యేసు తాను ప్రార్థించేది దేవుని చిత్తము కాదని ఎరిగి కూడ మనవి చేస్తున్నాడు. దేవుని చిత్తప్రకారం మనం ప్రార్థన చేస్తున్నప్పుడు యేసు చేసినట్లుగా చేస్తే అది పొరపాటే అది మన విశ్వాస లేమిని సూచిస్తుంది. ఉదాహరణకు ప్రార్థించేటప్పుడు మనం ఒకవేళ ఇలా అన్నచో, "దేవా నా పాపములను నీ యెదుట ఒప్పుకుంటున్నాను, నీ చిత్తమైతే నన్ను క్షమించుమని అడుగుతున్నాను" అని ప్రార్థించినచో మన పాపములను క్షమించుట దేవుని చిత్తం కాదేమో అన్న అర్థం వస్తుంది. మనందరికీ ఈ వాగ్దాన వాక్యం తెలుసు: "మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల దేవుడు మన

పాపములను క్షమించును'' (1 యోహాను 1:9). ఇలాంటి ప్రార్థనలు దేవుడు చేసిన వాగ్దానాల పట్ల అవిశ్వాసము ఉన్నట్లుగా అగుపడుతుంది.

యేసు తాను ప్రార్థించే ప్రతిసారి, ''నా చిత్తము కాదు నీ చిత్త ప్రకారమే జరిపించు'' అనే మాటను చివర్లో చెప్పలేదు. కాని ఈ విధమైన ప్రార్థన ఆయన ఒక్కసారే చేసినట్లుగా తెలుస్తోంది, తాను పొందబోయే శ్రమలు తెలిసి కూడా, దేవుని చిత్తానికి తాను సంపూర్ణంగా సమర్పించు కుంటున్నప్పుడు ఈ విధంగా ప్రార్థించాడు.

ఈ విషయాన్ని మరొక విధంగా చూసుకుంటే దేవుని చిత్తము మనకు తెలియనప్పుడు యాకోబు వ్రాసిన విధంగా ''నీ చిత్త ప్రకారమే'' అని ప్రార్థించవచ్చును.

> ''నేడైనను రేపైనను ఒకానొక పట్టణమునకు వెళ్లి అక్కడ ఒక సంవత్సరముండి వ్యాపారము చేసి లాభము సంపాదింతము రండని చెప్పుకొను వారలారా! రేపేమి సంభవించునో మీకు తెలియదు. మీ జీవమే పాటిది? మీరు కొంతసేపు కనబడి అంతలో మాయమైపోవు ఆవిరి వంటివారే కనుక ప్రభువు చిత్తమైతే మనము బ్రతికి యుండి ఇది అది చేతమని చెప్పుకొనవలెను. ఇప్పుడైతే మీరు మీ డంబముల యందు అతిశయపడుచున్నారు'' (యాకోబు 4:13-16).

దేవుని వాగ్దానమునమ్మి మరియు ఆయన వాటికి విధించిన షరతులన్ని పాటించినప్పుడు మనమేమి చేయాలి? మన ప్రార్థనకు జవాబు వచ్చేవరకు మనం అడిగినది పొందియున్నామని నమ్మి ఎల్లప్పుడు దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించాలి. విశ్వాసము ద్వారా మరియు ఓర్పు ద్వారా దేవుడు మనకు చేసిన వాగ్దానాలను పొందుకోగలుగుతాము (హెబ్రీ 6:12). సాతానుడు మనలో అనుమానాలు కలుగజేస్తాడు గనుక మన హృదయము ఒక యుద్ధభూమి అన్న సంగతి గుర్తించాలి. మనకు ఎప్పుడైతే అనుమానం కలుగుతుందో అప్పుడు మన హృదయంలో దేవుని వాగ్దానాలు వాక్యాలతో మరియు విశ్వాసంతో నింపాలి. మనం ఆవిధంగా చేసే సమయంలో సాతానుడు పారిపోతాడు (యాకోబు 4:7; 1 పేతురు 5:8-9).

## కార్యరూపం దాల్చిన విశ్వాసానికి ఒక ఉదాహరణ

కార్యరూపం దాల్చిన విశ్వాసానికి ఒక బైబిలు పరమైన ఉదాహరణగా పేతురు నీటిపై నడిచే సంఘటనను పేర్కొనవచ్చు. ఈ కథ ద్వార మనం ఏమి నేర్చుకోగలము అనునది పరిశీలిద్దాం.

> వెంటనే ఆ జనసమూహములను తాను పంపివేయునంతలో తన శిష్యులు దోనె యెక్కి తనకంటె ముందుగా అద్దరికి వెళ్లవలెనని ఆయన వారిని బలవంతము చేసెను. ఆయన ఆ జన సమూహములను పంపివేసి ప్రార్థన చేయుటకు ఏకాంతముగా కొండయెక్కి పోయి, సాయంకాల మైనప్పుడు ఒంటరిగా ఉండెను. అప్పటికా దోనే దరికి

దూరముగా నుండగా గాలి యెదురైనందున అలల వలన కొట్ట బడుచుండెను. రాత్రి నాలుగవ జామున ఆయన సముద్రము మీద నడుచుచు వారి యొద్దకు వచ్చెను. ఆయన సముద్రము మీద నడుచుట శిష్యులు చూచి తొందరపడి భూతమని చెప్పుకొని భయము చేత కేకలు వేసిరి. వెంటనే యేసు ధైర్యము తెచ్చుకొనుడి, నేనే భయపడకుడని వారితో చెప్పగా, "పేతురు ప్రభువా నీవే అయితే నీళ్లమీద నడిచి నీ యొద్దకు వచ్చుటకు నాకు సెలవిమ్మని ఆయనతో అనెను. ఆయన రమ్మనగానే పేతురు దోనె దిగి యేసునొద్దకు వెళ్లుటకు నీళ్ళ మీద నడచెను గాని! గాలిని చూచి భయపడి మునిగిపోసాగి! ప్రభువా నన్ను రక్షించమని కేకలు వేసెను! వెంటనే యేసు చెయ్యిచాపి అతని పట్టుకొని అల్ప విశ్వాసీ, యెందుకు సందేహపడితివని అతనితో చెప్పెను. వారు దోనె యెక్కినప్పుడు గాలి అణిగెను! అంతట దోనెలో నున్నవారు వచ్చి - నీవు నిజముగా దేవుని కుమారుడవని చెప్పి ఆయనకు మ్రొక్కిరి (మత్తయి 14:22-33).

యేసు ప్రభువు మరియు శిష్యులు ఈ సంఘటనకు మునుపు గలిలయ సముద్రములో గాలి తుఫానులో చిక్కుకున్న విషయం చాలప్రాముఖ్యమైనది (మత్తయి 8:23-27). ఈ సంఘటన సమయంలో యేసు ప్రభువు శిష్యులతోనే ఉన్నారు. ఆయన గాలి సముద్రమును గద్దించి నిమ్మళ పరచి అటుపిమ్మట అల్పవిశ్వాసులారా అని శిష్యులను కూడ గద్దించాడు. వారు ప్రయాణమై వెళ్లక మునుపు యేసు వారితో అద్దరికి పోదము అని చెప్పెను. గాలి తుఫాను చెలరేగినప్పుడు శిష్యులు ధైర్యముగా వుంటారు భయపడరు అనుకున్నాడు. తుఫాను చెలరేగినప్పుడు వారు ఎంతో భీతిచెంది తాము చనిపోతామేమో అని అనుకున్నారు.

ఈ సారి మాత్రం యేసు ప్రభు శిష్యులను ఒంటరిగా అద్దరికి వెళ్లమని పంపించెను. నిజముగా యేసు ఆ సమయములో ఆత్మచేత నడిపించబడ్డాడు. దేవునికి తెలుసు ఆ రాత్రి బలమైన గాలి వీచబోవుచున్నదని. దేవుడు శిష్యులకు ఒక చిన్న విశ్వాస పరీక్ష పెట్టియున్నాడు. సాధారణంగా ఆ గాలి కొన్ని గంటలు మాత్రమే ఉంటుంది కాని ఆ సందర్భములో దేవుని చిత్త ప్రకారం రాత్రంతా గాలి వీచింది. యేసు కొన్ని దినముల క్రితమే గాలి సముద్రమును నిమ్మళ పరచాడు, అది వారు ప్రత్యక్షంగా చూసినప్పటికీ వారిలో ఒకరికి కూడా ఆ సముద్రాన్ని నిమ్మళ పరచగలననే విశ్వాసం కలగలేదు. చాలా ఓర్పుతోనే వున్నారు కాని క్రీస్తు మీద విశ్వాసం లేదు. మార్కు 6:48లో ఒక ఆసక్తికరమైన విషయం చూస్తాం, ఇందులో ఆయన వారి వైపుకు నీళ్ల మీద నడచి వస్తుండగా, "ఆయన వారిని దాటి పోవలెనని ఉద్దేశించెను" అని వ్రాసివుంది. ఆయన వారి యొద్దనుండి దాటి పోవుచు శిష్యులను వారి సమస్యలను వారే పరిష్కరించుకొనుమని వదిలేసాడు. దీనిని బట్టి చూస్తే వారు దేవునికి ప్రార్థించటం కాని లేదా ఆయన వైపు సహాయం కోసం చూసినట్లుగా కాని లేదు అనిపిస్తుంది. మనకు కష్టాల పెనుతుఫాను

ఎదురైనప్పుడు దానిని ఎదుర్కొనుటకు మనం శ్రమ పడుతున్న వేళలో ప్రభువు ఎన్నిసార్లు మన ప్రక్కనుండి వెళ్ళిపోయాడో అని అనిపిస్తుంది.

## విశ్వాస సూత్రాలు

యేసు పేతురు ముందువున్న సవాలుకు ఒక్క మాటలో "రమ్ము" అనే జవాబు చెప్పాడు. పేతురు యేసు పిలువక మునుపే నీటి మీద నడిచినట్లయితే తను వెంటనే మునిగిపోయేవాడు. ఎందుకనగా తన విశ్వాసమును ఆధారము చేసుకొనుటకు ఏ వాగ్దానము లేదు కనుక. అతను విశ్వాసముతో గాక తన ఊహతో బయటికి అడుగుపెట్టేవాడు. అదేవిధంగా యేసు తన వాక్కు సెలవిచ్చిన ***తరువాత*** ఇతర శిష్యులు ఒక వేళ ప్రయత్నించినయెడల వారు కూడా మునిగిపోయేవారు, ఎందుకనగా క్రీస్తు పేతురుకు మాత్రమే ఈ వాగ్దానము ఇచ్చారు. వాళ్ళలో ఒక్కరు కూడా పేతురు కాదు కనుక వారెవ్వరూ ఆ వాగ్దానమునకున్న షరతుని నెరవేర్చలేకపోయారు. అదేవిధంగా మనం దేవుని వాగ్దానం విశ్వసించటానికి ప్రయత్నించక ముందు మనకు ఆ వాగ్దానం ఇవ్వబడిందా మనం అందులో వున్న షతరులను పాటించగలమా అన్నది నిర్ధారించు కోవాలి.

పేతురు నీటిమీద అడుగు పెట్టాడు. అప్పటి వరకు దయ్యము భూతము అని అరచి భయపడి అనుమానించిన వాడు ఆ సమయములో పేతురు యేసును పూర్తిగా నమ్మాడు. పేతురు తన జీవితంలో గొప్ప అద్భుతం జరుగుటకు విశ్వాసము కనపరచాడు. పేతురు అనుమానంతో ముందు మునిగిపోతానో లేదో అని తెలుసుకొనుటకు కాలు వేలితో నీటిలో ముంచి చూసినట్లయితే తన జీవితంలో అద్భుతం జరిగేది కాదు. ముందుగా మనం దేవుడు చెప్పిన వాగ్దానాన్ని నమ్మి విశ్వసించి మనకు మనం దేవునికి సమర్పించుకొని తరువాత మన విశ్వాసాన్ని క్రియల రూపంలో  చూపించాలి. మన విశ్వాసము ఎదో ఒక దినమున పరీక్షించబడుతుంది. ఒక్కోసారి ఆ సమయం తక్కువ పట్టవచ్చు లేదా ఎక్కువ పట్టవచ్చు. మనకున్న శారీరక స్పర్శల జ్ఞానము మీద ఆధారపడక  దేవుని వాక్యమును మనం కార్యరూపములో చూపించాలి. దీనికి కొంత సమయం లేక మరికొంత కాలం పట్టవచ్చును.

పేతురు మొట్టమొదట్లో బాగుగానే ముందుకు సాగిపోయాడు. కాని తరువాత ఆ వాతావరణం గాలి తుఫాను చూసి అతను నీటి మీద నడక అసాధ్యమనుకొని భయపడ్డాడు. బహుశా భయముతో ఇంకా అడుగుముందుకు వేయలేక పోయాడు. అద్భుతం అనుభవిస్తున్న పేతురు మునిగి పోవుట ప్రారంభించాడు. మనకున్న విశ్వాసము కొనసాగించాలి ఆ విశ్వాస క్రియలను చేస్తూనే వుండాలి. విశ్వాసంతో ముందుకు సాగిపోవాలి.

అనుమానం వలన పేతురు మునిగి పోయాడు. మానవులు వారి కున్న అల్ప విశ్వాసమును బట్టి వారికి వారు నిందించుకోరు. ఆ నిందను దేవుని మీదకు తోసివేస్తారు. పేతురు తిరిగి పడవలోనికి చేరి , "నేను దేవుని యొద్దకు నడుచుట దేవుని చిత్తమే" అని తన తోటి శిష్యులకు చెప్పినట్లయితే యేసు ప్రభువు ఎలా స్పందించివుండేవాడు?

పేతురు అల్ప విశ్వాసము వలన మరియు భయపడినందున అపజయం పొందాడు,

నడక సాగించ లేక మునిగాడు ఇది వాస్తవం. యేసు వెంటనే పేతురును గద్దించలేదు లేక శపించి శిక్షించలేదు, కాని తన చేయి చాపి అతనిని పట్టుకొన్నాడు. ఆ తరువాత ఎందుకు అనుమానించావు అని పేతురును ప్రశ్నించాడు. పేతురుకు ఇక తాను నడవలేనేమో మునిగిపోతానేమో అనే అనుమానం కలిగింది. అది అర్థం లేని అనుమానం ఎందుకనగా దేవుని వాగ్దానము అన్నిటికన్నా స్థిరమైనది అది జరిగితీరుతుంది. ***దేవుని వాక్యమును అనుమానించని వారు ఎప్పుడు దేనికి భయపడరు, చింతించరు.***

లేఖనములలో విశ్వాసము వలన కలిగెడి జయాలు మరియు సందేహం వలన కలిగెడి అపజయాలు అనేక చోట్ల పేర్కొనబడ్డాయి, యెహోషువ, కాలేబు దేవుడు వాగ్దానము చేసిన భూమిని వారి విశ్వాసం ద్వారా స్వతంత్రించుకున్నారు కాగా వారి తోటివారు అనుమానం వలన ఆ భూమిలో ప్రవేశించలేకపోయారు (సంఖ్యా 14:26-30). శిష్యులు సువార్త ప్రకటించుటకు ఇద్దరిద్దరుగా వెళ్ళినప్పుడు యేసు వారి ప్రతి అవసరమును తీర్చాడు (లూకా 22:35). శిష్యులలో వున్న అపనమ్మకం వలన వారు దయ్యమును వెళ్ళగొట్టుటలో విఫలమయ్యారు (మత్తయి 17:19-20). యేసుప్రభువు సేవ చేసే సమయంలో అద్భుతరీతిగా ఎంతో మంది అనారోగ్యంగావున్న వారు స్వస్థత పొందారు కాని నజరేతు పట్టణములో వున్నవారు మాత్రం వారి అపనమ్మకము వలన అనారోగ్యాలతో ఉండిపోయారు (మార్కు 6:5-6).

నా విశ్వాసము లేక నా అనుమానాల వలన నేను అదేవిధమైన జయాపజయాలు అనుభవించాను. కాని నా పరాజయాల గురించి బాధపడి దు:ఖించి దేవుణ్ని నిందించను. దేవుణ్ని దూషించుట ద్వారా నా తప్పును సమర్థించుకోను. కష్టతరమైన సిద్ధాంతాలను వాక్యంలో నుండి వెతికి దేవుని వాగ్దానాలు వున్నవా లేవా అని వెతికి నా అపజయాలకు కారణం చూపను. దేవుడు అబద్ధికుడు కాదు. అందుకని ఒకవేళ నేను అపజయం పొందినయెడల నేను పశ్చాత్తాపడి మారుమనస్సు పొంది మరల దేవుని యొద్దకు అనుమానం లేకుండ నీటి మీద నడుస్తాను. యేసు ఎప్పుడూ నన్ను క్షమిస్తు నేను మునిగిపోకుండా కాపాడుతూ వుండటం గమనించాను!

ఈ విధమైన అభిప్రాయం తేటతెల్లమైంది: విశ్వాసులు ఆశీర్వదింపబడతారు మరియు అవిశ్వాసులు ఆశీర్వాదాలను అందుకోలేరు. శిష్యులను చేసే దైవసేవకుడు క్రీస్తును మాదిరికరంగా తీసుకుంటాడు. అతడు గొప్ప విశ్వాసం కలిగివుండటమే కాక తన శిష్యులను కూడా "దేవుని యందు విశ్వాసంవుంచు!" (మార్కు 11:22) అని భోదిస్తూ వారిని విశ్వాస వీరులుగా తయారుచేస్తాడు.

